**POISONS INFORMATION CENTER**
**CHRISTIAN MEDICAL COLLEGE, VELLORE**

# స్టైరీన్ గ్యాస్ - రోగి సమాచార పత్రము

## స్టైరీన్ గ్యాస్

మీరు ఈ స్టైరీన్ గ్యాస్ ప్రభావానికి లొనవడం వలన దానికి సంబందించిన వివరములను మీకు తెలియజేయుటకు ఈ సమాచారపత్రము ఇవ్వబడినది.

## స్టైరీన్ గ్యాస్ అంటే ఏమిటి ?

ఇది నూనె రూపము లొ వుండే పసుపు రంగు రసాయన ద్రావకం
దీనికి ఒక ప్రత్యేకమైనటువంటి వాసన కలిగి వుండును
దీనిని కర్మాగారాల్లో ప్లాస్టిక్, పెయింట్ మరియు రెసిన్ లను తయరు చేయుటకు వాడుతారు.

## ఈ గ్యాస్ ప్రభావానికి లోనవుట వలన వెంటనే కలుగు ఆరోగ్య ఇబ్బందులు ఎమిటి?

ఈ గ్యాస్ ను పీల్చినా, నొటిలోకి తీసుకున్నా, చర్మం మీద పడినా ఇబ్బంది కలుగును
ఈ గ్యాస్ కలిసిన నీళ్ళు లేదా ఆహారం తీసుకున్నా ఇబ్బంది కలుగును
కళ్ళ మంటలు, చర్మం పై మంట మరియు గొంతు మంట కలుగును
ఎక్కువ పరిమాణం లో ఈ గ్యాస్ శరీరంలో కి పోవటం వలన వాంతులు, తల నొప్పి, శక్తి లేకపోవడం, తొందరగా అలసి పోవడం, నడిచేటప్పుడు అటు ఇటు తూలడం కలుగును
చర్మం పై దద్దుర్లు ఏర్పడే అవకాశం వుంది

## ఇటువంటి పరిస్త్తితుల్లో నేను చేయవలసినది ఏమిటి?

ఎక్కడైతే ఈ గ్యాస్ ఎక్కువగా వుంటుందో ఆ చోటుకి వెళ్ళకుండా వుండాలి
ఈ గ్యాస్ ద్వారా కలుషితమైన నీళ్ళు లేదా ఆహారం తీసుకోకూడదు
వెంటనే డాక్టర్ని సంప్రదించండి

మీరు ఆసుపత్రి నుండి ఇంటికి వెళ్ళిన తర్వాత ఎదేని సమస్య వచ్చిన యెడల వెంటనే డాక్టర్ని సంప్రదించండి

మరింత సమాచారం కొరకు సంప్రదించండి 18004251213 CMC Poisons Information Centre, Christian Medical College and Hospital, Vellore, Tamilnadu.